**Sakshi, Hyderabad, July 28 2012**

# ఐటీలో తెలుగు వెలుగు

**ప్రతి ముగ్గురు ఉద్యోగుల్లో ఒకరు మనవారేనన్న పొన్నాల**

**కలెక్టరేట్, న్యూస్‌లైన్:** 'ప్రపంచంలో ప్రతి ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లలో ఒకరు భారతీయుడున్నాడు. అలాగే ప్రతి ముగ్గురు భారతీయ సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో ఒకరు ఏపీ వారున్నారు. ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో ఈ విషయం వెల్లడయింది. ఇది రాష్ట్రానికే గర్వకారణం' అన్నారు ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య. భారతీయ విద్యాభవన్‌లో శుక్రవారం జరిగిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అంతర్ పాఠశాలల క్విజ్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రానున్న రోజుల్లో 'ఐటీ' అంటే 'ఇండియన్స్ టాలెంట్'గా మారినా ఆశ్చర్యపోవక్కర్లేదన్నారు. ఈ రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్విజ్ పోటీల్లో 14 రాష్ట్రాల నుంచి విద్యార్థులు (ఎనిమిదో తరగతి–ఇంటర్) పాల్గొన్నారని టీసీఎస్ వైస్‌ప్రెసిడెంట్ వి.రాజన్న తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు.




**విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పొన్నాల**